ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 037 శుక్రవారం 14-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

ధర్మపురి క్షేత్రం అభివృద్ధితో మారనున్న రూపురేఖలు..

కుంభమేళా తరహాలో పుష్కరాలు నిర్వహిస్తాం : మంత్రి అడ్లూరి

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మని ధర్మపురి క్షేత్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ధర్మపురి రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి 15వ వార్డు అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. మరో రెండు అంతస్తులు విద్యార్థుల చదువు కావలసిన ఏర్పాట్లు చేస్తామని మంత్రి వివరించారు.

ధర్మపురి క్షేత్రం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించగా ఇందులో ధర్మపురిలో రూ. 37 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వీటితోపాటు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 15 కోట్లతో పాటు అమృత పథకం ద్వారా నిధులు సాధించి ధర్మపురి లో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ధర్మపురి క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ధర్మపురి రూపురేఖలు మారనున్న ట్లు మంత్రి వివరించారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.





ఉచిత కుట్టుమిషన్లు..

15 నుంచి దరఖాస్తులు : మంత్రి పొన్నం

(హైదరాబాద్)

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు.. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో దాని విలువ రూ. 12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ పెండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి..

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను త్వరితగతిన మంజూరు చేసి, మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్య దర్శిని కలిసి వినతిపత్రం అందజేసి పరిస్థితిని వివరిం చారు.వరంగల్, పరిసర ప్రాంతాల్లో సుమారు 12 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు,వారి కుటుం బ సభ్యులు సీజీహెచ్ఎస్ వైద్య సేవలపై ఆధారపడుతున్నారని ఎంపీ వివరించారు. వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ అందుబా టులో లేకపోవడంతో వైద్య సేవల కోసం 350 కి.మీ.కు పైగా దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు.

ముఖ్యంగా వృద్ధులు, తరచూ వైద్య సేవలు అవసరమైన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో ఆర్థిక అనుమతుల కోసం పెండింగ్‌లో ఉందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. భవనానికి సంబంధించిన ఫెయిర్ రెంట్ అసెస్‌మెంట్ ఇప్పటికే పూర్తయిందని, అద్దె ఫైల్‌కు ఆల్ ఇండియా రేడియో సీఈఓ ఆమోదం కూడా లభించిందని వివరించారు.

పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను వెంటనే మంజూరు చేసి, మిగిలిన అధికారిక ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డా.విజ్ఞప్తి చేశారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

ఈసీఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు..

తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి హెచ్చరిక

(హైదరాబాద్)

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేరుతో ఓటర్లను బురిడీ కొట్టించేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి దృష్టికి వచ్చింది. ఓటర్ల గుర్తింపు కార్డులు, ఎన్యూమరేషన్ ఫారమ్‌లలో వివరాలు సరిపోలడం లేదని, అందువల్ల ఫారమ్‌లు తిరస్కరించబడ్డాయని పేర్కొంటూ పలువురికి మోసపూరిత సందేశాలు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సదరు మెసేజ్‌లలో ఒక నిర్దిష్ట నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సప్ ద్వారా పంపిన లింక్‌ను ఓపెన్ చేసి, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు ద్వారా రూ. 5 చెల్లించి ఫారమ్‌ను మళ్లీ నింపాలని కోరుతున్నారు. ఈ ప్రక్రియలో బ్యాంకింగ్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, కార్డ్ సీవీవీ నంబర్, ఏటీఎం పిన్ వంటి అత్యంత రహస్యమైన వివరాలను సేకరిస్తూ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

ఎన్నికల సంఘం స్పష్టత.. భారత ఎన్నికల కమిషన్ లేదా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎలాంటి రుసుములు వసూలు చేసేందుకు లేదా వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు కోరేందుకు ఇటువంటి సందేశాలను, లింక్‌లను పంపదని సీఈఓ కార్యాలయం స్పష్టం చేసింది. ECI లేదా CEO పేరుతో వచ్చే మోసపూరిత సందేశాలు, కాల్స్ పట్ల ఓటర్లు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, ఎలాంటి స్పందనా ఇవ్వవద్దని సూచించారు. ఒకవేళ ఎవరికైనా ఇలాంటి సందేశాలు లేదా కాల్స్ వస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గానీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.



మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హసన్పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట సమీపంలోని అమిత్ గార్డెన్స్ లో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిర మ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వ హించగా, ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై, గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్లోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందు కు సాగుతున్నామని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.

200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సు ల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలి పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలి పారు.

స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము 55వ డివిజన్ అధ్యక్షులు గడ్డం అరుణ్,56వ డివిజన్ అధ్యక్షు లు కొంకా హరిబాబు, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,పి ఎ సి ఎస్ చైర్మెన్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు విసం సురేందర్ రెడ్డి,వెంకన్న,కనుపర్తి కిరణ్,రవి యాదవ్, నాయకులు మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఝార్ఖండ్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు.. 600 మందిపై కేసు..

(దిల్లీ)

ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంబంధించి పోలీసులు తాజాగా 600 మందిపై కేసు నమోదు చేశారు. కేసు ఎదుర్కొంటున్న వారిలో 500 మంది గుర్తు తెలియని విద్యార్థులు కూడా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో పేపర్ లీక్స్ ఉదంతాలకు నిరసనగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమాలు ప్రస్తుతం 20వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. విద్యార్థులను అదుపు చేసేందుకు పోలీసులు బ్యాటన్ చార్జ్ చేశారు. వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా మరుసటి రోజు బీజేపీ రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. పరీక్ష నిర్వహణ విషయంలో ప్రభుత్వం తమ డిమాండ్స్‌కు తలొగ్గే వరకూ నిరసనలు విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేస్తున్నారు. జేపీఎస్సీ-జేఎస్ఎస్సీ మంచ్ ఆధ్వర్యంలో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. పరీక్ష నిర్వహణలో మరింత పారదర్శకత తీసుకురావాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీక్ ఆరోపణలు ఉన్న పలు పరీక్షలను రద్దు చేయాలని కోరుతున్నారు. సీబీఐ లేదా ఇతర రాష్ట్రాల మాజీ జడ్జిలతో స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

ఇదిలా ఉంటే, విద్యార్థుల డిమాండ్స్‌ను ప్రభుత్వం మరో వారంలోపు నెరవేర్చకపోతే తాను నిరాహార దీక్షకు దిగుతానని మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ బుధవారం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా 1200 యూనివర్సిటీల్లో తామూ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్టు ఏబీవీపీ కూడా తెలిపింది.

సుప్రీంకోర్టులో సేవలు మరింత వేగవంతం..

రెండు కోర్టు హాళ్లను ప్రారంభించిన సీజేఐ



(దిల్లీ)

దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసే దిశగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుప్రీంకోర్టు ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన 18, 19వ కోర్టు హాళ్లను ఇవాళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రారంభించారు. అయితే, సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు, న్యాయ విచారణ వేగాన్ని పెంచేందుకు న్యాయమూర్తుల సంఖ్యను 37కి పెంచుతూ ఇటీవల పార్లమెంటు చట్ట సవరణ చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటులో ఉభయ సభలు ఆమోదించిన ఈ బిల్లుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు.

ఈ మేరకు అనంతరం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సంబంధిత నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ చట్టం తక్షణమే అమల్లోకి రావడంతో, పెరిగిన న్యాయమూర్తుల సంఖ్యకు తగినట్లుగా మౌలిక వసతులను కల్పిస్తూ సుప్రీంకోర్టులో రెండు కొత్త కోర్టు హాళ్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

"భారత జాతీయ పతాక నేపథ్యం" 2లో

"భారత జాతీయ పతాక నేపథ్యం"



త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించ బడింది. 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్ప మార్పులతో – చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులి బొమ్మతో – వాడుకొంది. 20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ పాటు సమాంతర గీతలను కలిగి ఉంది. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, సూర్యుడు మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హోంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు.

మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హోంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హోదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార–నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు–ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు.

ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు–దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సిక్కులు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఒక యువకుడు జెండా తయారు చేసి గాంధీజీకి ఇచ్చాడు. ఈ కార్యక్రమం 1921లో బెజవాడ (ప్రస్తుతం విజయవాడ)లో జరిగింది. ఇది రెండు రంగులతో తయారు చేయబడింది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు.

ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. తర్వాత 1931 కరాచీ కాంగ్రెస్ సమావేశంలో పై నుంచి కిందకు వరుసగా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో పట్టీలు, మధ్యలో చరఖాతో పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని స్వీకరిస్తూ జాతీయజెండాపై తుది తీర్మానం ఆమోదించబడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

బిట్ల కౌసల్య మృతి పలువురి శ్రద్ధాంజలి..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని రంగసాయిపేట లో గల కాకతీయ సేవా సమితి గౌరవ అధ్యక్షులు బిట్ల సుధాకర్, గారి మాతృమూర్తి బిట్ల కౌసల్య (95 సంవత్సరాలు) స్వర్గస్తులైనారు వారికి భర్త క్రీస్తుశేషులు బిట్ల వెంకటయ్య, నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు సంతానం కలదు, కౌసల్య మృతి పట్ల అన్నపూర్ణ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్ కోశాధికారి తోట చందర్రావు, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు సేవాసమితి న్యాయ నిర్ణీత జక్కం దామోదర్ ఆర్గనైజర్ బూర సంతోష్ కుమార్, మహిళా సభ్యురాలు సుంకర సుజాతదేవి సుంకర సుధాకర్, జనతా పరపతి సంఘం కోశాధికారి అనుమాండ్ల రమేష్, జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షులు పోశాల మల్లికార్జున్, వినాయక పరపతి సంఘం అధ్యక్షులు బత్తిని వీరభద్రయ్య గౌడ్, అయ్యప్ప పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్, పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ఉపాధ్యక్షులు పసునూటి



కోటేశ్వర్ ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల రాజు కోశాధికారి దేవులపల్లి ప్రభాకర్ సత్యం రాఘవేంద్ర పరపతి సంఘం, భద్రకాళీ పరపతి సంఘం, గోల్డెన్ పరపతి సంఘం, వివిధ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్నెబోయిన రాజయ్య యాదవ్ స్థానికులు తదితరులు హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

వరంగల్ బార్డన్ మర్చంట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మంద రమేష్





ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ బార్డన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి మంద రమేష్ సహాయ కార్యదర్శి దానం సతీష్ కోశాధికారి పరిమళ విజయ్ కుమార్ ఆర్గనైజర్స్ జంజీరాల మొగిలి కమిటీ మెంబర్స్ కోరే కుమారస్వామి చిరునోముల కృష్ణ సంక సీతారామాంజనేయులు గోనె రాము తదితరులు ఎన్నికయ్యారు..

నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీమాబాద్ దసరా రోడ్డు లో గల మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి హాజరవుతున్నారని బార్డన్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ముంజ సాయిబాబా తెలిపారు.

మల్హార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా... జంగిడి శ్రీనివాస్

మంత్రి శ్రీధర్‌బాబుకు నూతన అధ్యక్షుడి కృతజ్ఞతలు

మల్హర్,ప్రత్యక్ష సాక్షి

మల్హర్‌రావు కాంగ్రెస్ నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జంగిడి శ్రీనివాస్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , శీను బాబు కు మరియు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ కు జంగిడి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడుతానని పేర్కొన్నారు.



కొయ్యూరులో గంజాయి తరలింపు ముఠా అరెస్టు

1.160 కిలోల గంజాయి స్వాధీనం



మల్హర్,ప్రత్యక్ష సాక్షి

పక్క రాష్ట్రాల నుంచి గంజాయి తరలిస్తుండగా కొయ్యూరు నాగులమ్మ గుడి వద్ద ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. పల్సర్ బైక్‌పై గంజాయిని తరలిస్తున్న తాడిచర్ల గ్రామానికి చెందిన బుర్ర శివ సాయికుమార్, అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దామ ప్రశాంత్‌లను పట్టుకుని, 1.160 కిలోల గంజాయి, బైక్, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.మహేందర్ కుమార్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని, గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శశికిరణ్ కొమాండూర్ 'శ్రీమద్రామాయణం'కు తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారం..



ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

ప్రముఖ కవి, తెలంగాణ గవర్నర్ జాయింట్ సెక్రటరీ, సీనియర్ గ్రూప్–1 అధికారి శశికిరణ్ కొమాండూర్ రచించిన పద్య మహాకావ్యం 'శ్రీమద్రామాయణం' 2024 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారానికి ఎంపికైంది. పరిపాలనా విధులు నిర్వహిస్తూనే రెండు దశాబ్దాలుగా సాహిత్య సాధన కొనసాగిస్తున్న శశి కిరణ్.. సామాన్య పాఠకుడికీ సులభంగా అర్థమయ్యే వాడుకభాషలో, ఛందో బద్ధంగా 'శ్రీమద్రామాయణం' ను రచించారు. ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో ఈ మహాకావ్యాన్ని ప్రచురిం చింది. సాహితీవేత్తగానే కాకుండా, వ్యక్తిగత జీవితం లో అత్యున్నత నైతిక విలు వలు, నిజాయితీ కలిగిన అధికారిగా శశికిరణ్ కి గొప్ప పేరుంది. గతంలో భారత ప్రభుత్వ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారానికి పరిశీలించినప్పటికీ ఆయన దానిని సున్నితంగా తిర స్కరించారు. ఆ సమయం లో ఆయన



సంబంధిత కేంద్ర మంత్రి వద్ద విధులు నిర్వర్తి స్తుండటంతో.. ఏ చిన్న విమర్శకు తావివ్వకూడదన్న ఉద్దేశ్యంతో, పదవిలో ఉన్న ప్పుడు తన శాఖ నుంచి అవార్డు తీసుకోవడం నైతికం కాదని ఆ అవకాశాన్ని వదులుకున్నారు. నైతిక విలువలకు ప్రాధాన్యమిస్తూ తనదైన సాహిత్య ప్రస్థా నాన్ని కొనసాగిస్తున్న శశికిరణ్‌కు ఈ పురస్కారం లభించడం పట్ల కవులు, రచయితలు, ఉన్నతాధి కారులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలిపారు.

శశికిరణ్ కొమాండూర్ కు గ్రూప్ –1 అధికారుల సంఘం అధ్యక్షులు , లోక్ భవన్ అధికారుల సత్కారం.. తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారానికి ఎంపికైన శశికిరణ్ కొమాం డూర్ ను గ్రూప్ –1 అధి కారుల సంఘం అధ్యక్షులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ , గవర్నర్ ఉప కార్యదర్శి జి పల్లవి,ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం, సమ న్వయ అధికారి మరళీ చార్యులు , అకౌంట్ ఆఫీసర్ శైలజ , అసిస్టెంట్ కంప్ట్రోలర్ జెడ్ హెరాల్డ్ డేవిడ్, ఉద్యానవన అధికారిణి మాలిని, డి ఈ ఈ శ్రీధర్, సెక్షన్ ఆఫీసర్ ఎస్ రామచంద్రం, సాంఖ్యక అధికారి శ్రీకాంత్ ఏఈఈలు హర్ష వర్ధన్, త్రిష లులోక్ భవన్ లో సత్కరించారు. లోక్ భవన్ ఉద్యోగులు సిబ్బంది ప్రత్యేకంగా శశికిరణ్ కొమాండూర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రావణమాసం ప్రారంభం.. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

శ్రావణమాసం ప్రారంభం పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని... మండలంలోని దేవాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. దేవాలయాల అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు... ఈ శ్రావణమాసం నెల రోజులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని నీరుకుల్లా రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం అర్చకులు సద్దనపు రవీంద్ర చారి తెలిపారు...

భవిత కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ధన్గర్ వాడీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. భవిత కేంద్రంలో గదులు కలియ తిరుగుతూ రిజిస్టర్ పరిశీలించారు. పిల్లలు, సిబ్బంది వివరాలు, చిన్నారులకు అందిస్తున్న ఫుడ్ వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. జిల్లాలోని 16 భవిత కేంద్రాల్లో తాగునీరు(వాటర్ డిస్పెన్సరీలు) ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సైతం యూనిఫామ్, పుస్తకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రంలో పేరెంట్స్ వెయిటింగ్ రూమ్, ప్రత్యేక వాష్ రూమ్, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక ప్లేట్లు, గ్లాసులు అందించాలన్నారు.

ప్రతి భవిత కేంద్రంలో సరిపడా సిబ్బంది(సమ్మిళిత విద్యా బోధకులు) ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి గదులు పరిశీలించారు.. అందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు.

పాఠశాలలో వృధాగా ఫర్నిచర్, బెంచీలు ఉండటంపై అసహన వ్యక్తం చేశారు. ఏర్పాట్లు చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్, బెంచీలను అవసరమైన పాఠశాలలకు తరలించాలని ఆదేశించారు. పిల్లలు కింద కూర్చోకుండా విధిగా బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. స్క్రాప్ ను తొలగించి పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్న వనరులను వృధాగా ఉంచకుండా వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు.

3లో

దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం..

కాలేయాన్ని కాపాడుకుందాం



మానవ శరీరంలో ఒక ముఖ్యమైన అవయవం కాలేయం (లివర్). శరీరం లోపలి అవయవాల్లో ఇదే అతి పెద్దది. ఒకరకంగా దీన్ని అవిశ్రాంత కర్మాగారంతో పోల్చుకోవచ్చు. నిరంతరం ఒకే సమయంలో ఎన్నెన్నో పనులను నిర్వహిస్తుంటుంది. కణజాలాలు, కండరాలు పనిచేయటానికి అవసరమైన శక్తిని అందించే గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉండటంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని గ్రహించి, తనలో దాచుకుంటుంది. ఎప్పుడైనా గ్లూకోజు మోతాదులు పడిపోయినప్పుడు వెంటనే విడుదల చేస్తుంది. మనం ఆహారం ద్వారా తీసుకున్న కొవ్వు పదార్థాలు జీర్ణం కావటంలోనూ పాలు పంచుకుంటుంది. ఇదొక గ్రంథి కూడా. ఇది స్పాంజిలా, చీలిక ఆకారంలో, ఎరుపు-గోధుమ రంగులో, ఫుట్‌బాల్ పరిమాణంలో ఉంటుంది. ఎత్తు, బరువు ఆధారంగా పరిమాణం మారుతూ వుంటుంది. శరీరంలోని ఇతర భాగాలకు అవసరమైన ప్రోటీన్లు, హార్మోన్లను తయారు చేస్తుంది. ఒక వ్యక్తిలో సగటున మూడు పౌండ్ల బరువు ఉండే కాలేయం అతిపెద్ద అంతర్గత అవయవం. సాధారణ పరిస్థితుల్లో, కాలేయం శరీరం యొక్క కుడి వైపున, పక్కటెముకల కింద ఉంటుంది. సిటస్ ఇన్వర్సస్ అనే స్థితిలో, కాలేయం ఎడమ వైపున ఉంటుంది. ఒత్తిడి, ఇతరత్రా కారణాలతో కాలేయ వ్యాధులు వ్యాపిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటేటా సుమారు 20 లక్షల మంది కాలేయ వ్యాధితో మరణిస్తున్నారంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దాదాపు సగం సిర్రోసిస్ సమస్యల కారణంగానూ, ఇంకో సగం వైరల్ హెపటైటిస్, హెపాటోసెల్యులర్ కార్సినోమా కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయి. ఎక్కువగా ఊబకాయం, మందులు, వైరల్ ఇన్ఫెక్షన్లు, అధికంగా ఆల్కహాల్ తీసుకోవటం, జన్యుపరమైన రుగ్మతలు, అధికంగా మద్యం సేవించటం వంటివి కాలేయాన్ని దెబ్బతీస్తాయి. కాలేయ వాపు, దెబ్బతినటంతో మచ్చకణజాలం ఏర్పడటానికి కారణమవుతుంది.

నిర్ధారించే పరీక్షలు ఇవీ: కాలేయ జబ్బును గుర్తించటానికి లివర్ ఫంక్షన్ పరీక్షలు ఉపయోగపడతాయి. అయితే ఫ్యాటీ లివర్ వీటిల్లో అంతగా బయటపడదు. పరీక్ష ఫలితాలు అన్నీ నార్మల్‌గా ఉన్నా కూడా లోపల కాలేయం దెబ్బతిని ఉండొచ్చు. అల్ట్రాసౌండ్ పరీక్షలోనైతే బాగా బయటపడుతుంది. ఇందులో లివర్ బాగా మెరుస్తున్నట్టుగా, తెల్లగా కనిపిస్తుంది. దీని ద్వారా సమస్యను తేలికగా, స్పష్టంగా, ఖచ్చితంగా గుర్తించొచ్చు. ఎలాస్టోస్కాన్ పరీక్షలో కాలేయం ఎంతవరకు దెబ్బతిన్నది? ఎంతవరకు గట్టిపడింది? అనేవీ తెలుస్తాయి. అవసరమైతే సీటీ, ఎమ్మారై స్కాన్ పరీక్షలు చేయాల్సి ఉంటుంది. తొలిదశలోనే గుర్తిస్తే మందులు, జీవనశైలి మార్పులతోనే జబ్బు నయమయ్యే అవకాశముంది.

అధునాతన చికిత్సా పద్ధతులు: కాలేయ జబ్బుకు సమగ్రమైన చికిత్స చాలా ముఖ్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే ఆసుప్రతులు, క్లినిక్‌లలో మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. మంగళగిరిలోని ఎయిమ్స్‌లో కూడా అధునాతన శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ (ఆరోగ్యశ్రీ) ద్వారా కాలేయ వ్యాధి గ్రస్తులకు చికిత్సలు అందుబాటులోనే ఉంటున్నాయి. అందు వల్ల కాలేయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో అధునాతనమైన చికిత్సలు, పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. కాలేయం గట్టిపడినవారికి మార్పిడి అవసరపడొచ్చు. కాలేయంలో ప్రధాన రక్తనాళం మూసుకుపోయినవారికి మరింత జాగ్రత్తగా కాలేయ మార్పిడి చేయాల్సి ఉంటుంది. కాలేయ క్యాన్సర్ గలవారికి కొంత భాగం తొలగించాల్సి రావొచ్చు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే చికిత్సతోనే ఫలితం కనిపించొచ్చు. మెటబాలిక్ జబ్బు గలవారికి మందులతోనే నయం కావొచ్చు.

అనేక రకాల జబ్బులు: కాలేయ జబ్బు అని ఒకే పేరుతో పిలుచుకున్నా ఇందులో చాలా రకాలున్నాయి. వీటిల్లో ప్రధానమైనవి కాలేయానికి కొవ్వు పట్టటం (ఫ్యాటీ లివర్).. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ఇన్‌ఫెక్షన్లు.. విల్సన్స్ డిసీజ్ వంటి జీవక్రియల సమస్యలు. సుమారు 80 శాతం కాలేయ జబ్బుకు ఇవే కారణం. వీటికి తోడు క్యాన్సర్. ఇవన్నీ కాలేయాన్ని నిర్వీర్యం చేసేవే. వీటికి రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

కాలేయ మార్పిడి: కిడ్నీ విఫలమైతే డయాలిసిస్‌తో రక్తాన్ని శుద్ధి చేసుకునే వీలుంది. కానీ కాలేయం పూర్తిగా విఫలమైతే ఎలాంటి ప్రత్యామ్నాయమూ లేదు. కాలేయ మార్పిడి ఒక్కటే శరణ్యం. ఇది ప్రాణాలు కాపాడే చికిత్స. దీన్ని చేయించుకున్నవారిలో 85-90 శాతం యథావిధిగా పనులు, ఉద్యోగాలు చేసుకోవటం గమనిస్తున్నాం. శస్త్రచికిత్స ఖరీదైనది కావటమే సమస్య. కానీ జబ్బు తీవ్రమై మాటిమాటికీ ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవటంతో పోలిస్తే ఇదంత ఎక్కువేమీ కాదనే చెప్పుకోవచ్చు. పైగా ప్రాణాలనూ కాపాడుకోవచ్చు. ప్రస్తుతం చాలావరకు సన్నిహిత కుటుంబ సభ్యులు, బంధువుల వంటి సజీవ దాతల నుంచే కాలేయాన్ని తీసుకొని, మార్పిడి చేస్తున్నారు. శస్త్రచికిత్స అనంతరం దాతలైనా, గ్రహీతలైనా నాలుగు వారాల్లోనే తిరిగి మామూలు స్థితికి చేరుకుంటారు. కాలేయం తిరిగి త్వరగానే వద్ధి చెందుతుంది. సగం వరకు కత్తిరించినా రెండు నెలల్లోనే దాదాపుగా యథాస్థితికి చేరుకుంటుంది. కాబట్టి కాలేయ మార్పిడి, అవయవ దానం గురించి భయపడాల్సిన పనిలేదు.

సిర్రోసిస్ సంకేతాలు ఇవే..: ఆకలి కోల్పోవడం, బరువు తగ్గడం, బలహీనత, కామెర్లు, దురద, ఎగువ జీర్ణశయాంతర రక్తస్రావం సంకేతాలు, పొత్తికడుపులో వాపు (అస్సైట్స్). ఉదరంలోని అవయవాల చుట్టూ ద్రవం పేరుకుపోతుంది), మూడ్ మార్పులు, గందరగోళం, అసాధారణ నిద్ర విధానాలు, కండరాల తిమ్మిరి, ఇది తీవ్రంగా ఉంటుంది, క్రమరహిత రుతు రక్తస్రావం, వంధ్యత్వం, మగవారిలో రొమ్ము అభివృద్ధి, స్పైడర్ సిరలు..

చికిత్సలు ఎలా చేస్తారంటే..: అసిటిస్ (కడుపు వాపు)అసిటిస్ చికిత్సకు, డాక్టర్స్ డైయారిటిక్స్ అని పిలిచే మందులను సూచిస్తారు, ఇది శరీరం అదనపు ద్రవాన్ని విసర్జించడానికి సహాయపడుతుంది. ఈ పరిస్థితి ఉన్న వ్యక్తులు వారు వినియోగించే సోడియం మొత్తాన్ని తగ్గించాలని కూడా వారు సిఫార్సు చేస్తారు. విపరీతమైన సందర్భాల్లో యుఎస్‌జి పారాసెంటెసిస్ అనే సాంకేతికతను ఉపయోగించి ఉదరం నుండి ద్రవాన్ని తీసేస్తారు. కొన్ని సందర్భాల్లో ట్రాన్స్‌జుగ్యులర్ ఇంట్రాహెపాటిక్ పోర్టోసిస్టమిక్ షంట్ (టిప్స్) అంటే కాలేయంలో ఒక స్టెంట్‌ను ఉంచడం ద్వారా రక్తం కాలేయాన్ని దాటవేయడానికి అనుమతిస్తుంది, ఇది కాలేయంలో మచ్చల కారణంగా ఏర్పడే ఒత్తిడిని కొంతవరకు తగ్గిస్తుంది.

జిడ్డును అడ్డుకోండి!



కొందరి చర్మం.. జిడ్డుగా ఉంటుంది. సెబమ్ గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇంకొందరిలో జన్యుపరంగా ఉంటే, మరికొందరిలో హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి.. ఇలా రకరకాల కారణాలతో 'జిడ్డు చర్మం' ఇబ్బంది పెడుతుంది. ఇక వేసవిలోనైతే చెమటతో కలిసి.. మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా.. 'జిడ్డు చర్మం' సమస్యలకు ఇట్టే చెక్ పెట్టొచ్చని అంటున్నారు సౌందర్య నిపుణులు. వేసవిలో చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ముఖ్యం. ఇందుకోసం రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఫలితంగా శరీరంలోని విష పదార్థాలు బయటికి పోవడంతోపాటు జిడ్డు కూడా తగ్గుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. నూనెలో వేయించిన పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్, పాల ఉత్పత్తులను తగ్గించాలి. తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి చర్మంలో నూనెల ఉత్పత్తిని నియంత్రించడంలో సాయపడతాయి.

చర్మం జిడ్డుగానే ఉంటుంది కాబట్టి వేసవిలో మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్ లోషన్స్ వాడాల్సిన అవసరం లేదని అనుకుంటే.. పొరపాటే! కాలానికి అనుగుణంగా ఉత్పత్తులను ఎంచుకోవాల్సిందే! అప్పుడే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆయిల్-ఫ్రీ, వాటర్ బేస్డ్ మాయిశ్చరైజర్స్‌ను వాడాలి. ఎస్పీఎఫ్ 30, అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్.. వీరికి మంచి ఎంపిక. ఇవి చర్మాన్ని రక్షిస్తూనే.. జిడ్డును అదుపులో ఉంచుతాయి. వారానికి ఒకసారైనా ముల్తానీ మట్టి, బెంటోనైట్ క్లే మాస్క్‌ను వాడాలి. ఇవి అదనపు జిడ్డును తగ్గించడంతోపాటు చర్మాన్ని శుద్ధి చేస్తాయి. ఎండకాలంలో ఎక్కువగా మేకప్ వేసుకోకపోవడమే మంచిది. అవసరం అనుకుంటే.. తక్కువగా, నాన్-ఆయిలీ ఉత్పత్తులనే ఎంచుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తే.. జిడ్డు చర్మం సమస్యను గణనీయంగా తగ్గించవచ్చు. ఎండకాలంలోనూ అందంగా మెరిసిపోవచ్చు.

ఒక్క అడుగుతో పెద్ద మార్పు!




'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు-పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే-'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు.

ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి%%% నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి%%% స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది.

అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. 'అభివృద్ధి క్రమం అంతా ప్రకృతి హక్కుల ఉల్లంఘనే' అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్‌టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రకృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇది మానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈ సంపదను కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. 'పక్షులను కాపాడటం అంటే, ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్టో లియోఫోల్డ్ అంటారు. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నట్లుగా కలెక్టర్, జడ్జి మాదిరిగా, పర్యావరణ పరిరక్షణకు మనం వేసే ఒక్క అడుగే పెద్ద మార్పునకు దారితీస్తుంది.

దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం!



తిరుమల, : భక్తితత్పరులు అయినవారు నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. అనంత శక్తులు తనలో దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టం. ఆ పరమభక్తుడు పిల్లల దేవుడు, పెద్దల దేవుడు, అందరి దేవుడు. నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగి ఉండాలి. నిరంతరం స్వామి సేవలో తరిస్తూ ఇది తప్ప మరేదీ తనకు అవసరం లేదని ఆంజనేయుడు ప్రార్థించేవాడు. భవబంధచ్ఛిదే తస్యై స్పృహయామి న ముక్తయే భవాన్ ప్రభురహం దాస ఇతి యత విలుప్యతే'ఓ ప్రభూ! ఈ భవబంధాల నుంచి నన్ను విముక్తుడిని చేయదలిచితే చేయి. మోక్షాన్ని ప్రసాదించాలనుకుంటే, ప్రసాదించు. కానీ, నేను మాత్రం ఇవేవీ కోరుకోను. మీపై నా దాస్య భావనను మరిపించేదేదీ నాకు అవసరం లేదు' అని వినయంగా వేడుకుంటాడు హనుమ.పురాణాలను అనుసరించి హనుమ చిరంజీవి. నిరంతరం రామనామాన్ని జపిస్తుంటాడు. అంతేకాదు, ఎక్కడైనా రామనామం వినిపిస్తే చాలు.. అక్కడికి వెళ్లిపోతాడు. ఆనందబాష్పాలు నిండిన కండ్లతో, చేతులు జోడించి అక్కడే ఉంటాడు. రామకథా గానం చేస్తున్న భక్తుల సేవా సంకల్పాన్ని పవనసుతుడు మరింత బలపరు స్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.సురోవసురో వాప్యథ వానరో నరఃసర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్‌భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరాన నయత్కోసలాన్దివమితి (భాగవతం)'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి.

భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

గాడిద బద్ధకం



ఒక ఊరిలో ఓ రైతు పొలం పనులకు గాడిదని ఉపయోగించేవాడు. పొలం దున్నడం, కుప్ప నూర్చడం, పొలం నుండి పంట కళ్లానికి చేర్చడం, ధాన్యం బస్తాలు ఇంటికి చేర్చడం వంటి పనులు అన్నీ ఆ గాడిదతోనే చేయించేవాడు. గాడిదకు తిన్నంత ఆహారం పెట్టేవాడు. దాన్ని ఒక జంతువులా కాకుండా తన ఇంటి సొంత మనిషిలా చూసు కునేవాడు. కాని ఆ గాడిదకు ఒక చెడ్డ అలవాటుంది. దానికి బద్ధకం ఎక్కువ. పని చేయడానికి ఇష్ట పడేదికాదు. ఒక్కోసారి పని తప్పించుకోవటానికి అనారోగ్యంలా నటించేది. రైతుతో సేవలు చేయించుకునేది. ఇలా బాగా బద్ధకానికి అలవాటు పడిన గాడిద, రైతు నుండి ఏ మాత్రం పనిలేని చోటుకి వెళ్లిపోవాలనుకునేది. తగిన సమయం కోసం ఎదురు చూసేది. ఒక రోజు రైతు పొలంలోకి రాజు గారి గుర్రం ఒకటి మేత మేయడానికి వచ్చింది. 'ఆ గుర్రంతో రాజు గారి గుర్రంశాలకు నేను కూడా చేరుకుంటే భలే ఉంటుంది. అక్కడ ఎక్కువ గుర్రాలు ఉంటాయి. అన్ని గుర్రాల మధ్య పని తేలికగా తప్పించుకోవచ్చు. ఆకారంలో నేను కూడా గుర్రం లాగే ఉంటాను కదా!' అనుకుంది. గుర్రంతో మాటలు కలిపింది. 'ఇక్కడ పని ఎక్కువ. ఆహారం అసలు పెట్టడం లేదు. రైతు సరిగా చూసుకోవడం లేదు' అని అబద్దాలు చెప్పి ఏడ్చింది. గుర్రం 'సరే' అంది. సాయంత్రం గుర్రం లాగే తయారై రాజుగారి గుర్రం శాలకు చేరుకుంది. అక్కడా దాంతో గాడిద చాకిరీ చేయించారు. పైగా రైతు దగ్గర ఉన్నంత స్వేచ్ఛ ఆ గుర్రంశాలలో గాడిదకి దొరకలేదు. పైగా కొట్టి మరీ పరుగులు పెట్టిస్తున్నారు. ఆయాసంతో దానికి నీరసం వచ్చేసేది. ఒక రోజు ఆ గుర్రాలశాల నుండి ఎలాగైనా తప్పించుకోవాలని అనుకుంది. కాపరి వచ్చినప్పుడు ఓండ్రించింది. అంతే కాపరి దాన్ని గుర్రాలశాల నుండి తరిమికొట్టాడు. బతుకుజీవుడా అనుకుంటూ గాడిద రైతు పొలం వైపు పరుగు లంకించుకుంది. ఆ రోజు నుండి రైతు చెప్పిన పనులు బుద్ధిగా చేసింది. తప్పిపోయిన తన గాడిద తిరిగి వచ్చినందుకు రైతు కూడా చాలా సంతో షించాడు.



పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ మాజీ ఎమ్మెల్యే దాస్యం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఆగస్టు 15న కాళోజీ కళాక్షేత్రం లో కళాక్షి సంస్థ నిర్వహిస్తున్న కళాక్షి ఫెస్టివల్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రం లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు...వడ్డేపల్లి చెరువు వద్ద రజక సంఘం వారు వారి కుల దైవాలు మడేలయ్య, శీతాలదేవి, ఈరినాంచారమ్మలకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవతా మూర్తులకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక కమిటీ సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ని సత్కరిం చారు.స్వర్గీయ మాజీ మంత్రి ప్రణయ్ భాస్కర్ మార్గ్ ఆటో స్టాండ్ ఏర్పాటు..

హనుమకొండ సుబేదారి వద్ద వడ్డేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి స్వర్గీయ మాజీ మంత్రివర్యులు ప్రణయ్ భాస్కర్ మార్గ్ వద్ద స్థానిక ఆటో కార్మికులు ప్రణయ్ భాస్కర్ పేరిట ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌ను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనస భ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆటో కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణయ్ భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థి నాయకుడికి శుభా కాంక్షలు..బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు పస్తం అనిల్ కుమార్ కి బాబు పుట్టగా, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హనుమ కొండలోని లావణ్య ఆస్పత్రికి వెళ్లి వారిని కలిసి శుభాకాం క్షలు తెలిపారు. తల్లిబిడ్డల యోగక్షేమాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు.అనంతరం చిన్నారి ఎత్తుకొని ఆడించారు.

తీజ్ ఉత్సవాలు.. గ్రేటర్ వరంగల్ గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు ఈ నెల 18 నుంచి 27 వరకు గిరిజన భవన్ హనుమకొండ నందు నిర్వ హించనుండగా,తీజ్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఉ త్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీజ్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించదని అన్నారు. పండగల నిర్వహ ణకు ప్రత్యేక నిధులు విడుదల చేసిన విషయాన్ని సైతం గుర్తు చేశారు.

రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు

జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించిన పోలీసు కమిషనర్.. శ్వేత





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రుద్రేశ్వర స్వామి వేయి స్తంభా ల దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు గురువారం వైభవం గా ప్రారంభ మైనాయి.ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్య సేవ ఉత్తిష్ట గణపతికి నారికేల జలాభిషేకం రుద్రేశ్వర స్వామికి పాశుపత మహాన్యాస పూర్వక రుద్రాభి షేకం నిర్వర్తించడం జరిగినది సిటీ పోలీస్ కమిషనర్ శ్వేతా ఐపీఎస్ పాల్గొని రుద్రాభిషేకం నిర్వర్తిం చుకొని శ్రావణమాసోత్సవ పూజలను లాంచనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ డి.అనిల్ కుమార్ ఆలయ ప్రధానార్చకు లు గంగు ఉపేంద్ర శర్మ,మణి కంఠ అవధాని, ప్రణవ్ సిబ్బంది మధుకర్, రామకృష్ణ.ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా సిటీ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇంత ప్రాచీన మైన దేవాలయం ఈ ప్రాంతం లో ఉండడం ఈ ప్రాంత ప్రజల కు గర్వకారణం అని,ఈ శ్రావణ మాసంలో అధిక సంఖ్యలో మహిళలు పూజా కార్యక్ర మంలో పాల్గొంటారని భావన తో అన్ని దేవాలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆమె పేర్కొన్నారు..

శ్రావణమాసం అంటే శుభ మాసం శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు నభో అంటే ఆకాశం అని అర్థం ఈ నెలలో వచ్చే సోమవారాలు మంగళవారాలు శుక్రవారాలు శనివారాలు ఎంతో పవిత్రమై నవి ఈ నెలలో వచ్చే ముఖ్య మైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి కృష్ణాష్టమి పొలాల అమావాస్య నాగ చతుర్థి నాగపంచమి పుత్రాదా ఏకాదశి దామోదర ద్వాదశి వరాహ జయంతి ఇలా అనేక పండు గలు వస్తాయి శ్రావణమాసం చంద్రుడి మాసం కూడా చంద్రు డు, మన:కారకుడు అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసము యందు రవి సంచ రించు నక్షత్రముల ప్రభావము చంద్రుడి మూలకముగా మన మీద ప్రభావం చూపును. చంద్రుడి చార నుంచి జరగ బోవు దుష్ఫలితాలను నివారిం చుటకు మంచి కలిగించుటకు ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నిజమైనది మనసు మీద మంచి ప్రభావ ము ప్రసరించి పరమార్థం వైపు మనసును తిప్పుకొని మానసిక శాంతి పొందడానికి ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనా రోగ్యములు నుండి తప్పించు కొనుటకు మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారాలను పాటించడం అయినది.

సోమవారం: ఈ మాసంలో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలు ఉంటారు దీక్షతో భక్తులు ఉపవాసం ఉండి శివుడికి అన్ని రకాల అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు కుంకుమ పూజ చేస్తే 5వ తనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు శ్రావణ మంగళవారం శ్రీకృష్ణుడు ద్రౌపతి దేవికి నారద మునీంద్రుడు సావిత్రి దేవికి ఉపదేశించిన మంగళ గౌరీ వ్రతము ఈ మాసంలో ఆచరించడం ఎంతో ప్రాశిష్ట మైనదనిమంగళ గౌరీ కటాక్షం ఏ స్త్రీలపై ఉంటుందో వారికి వైదవ్య బాధ ఉండదు వర్ధిల్లు తారు ఐదు సంవత్సరాలు ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవా యితీ ఈ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తాం వరలక్ష్మి దేవి పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు ఆయురారో గ్యాలు ఐదవతనం సంతానా భివృద్ధి కలకాలం ఉ ంటాయని పురాణాలు తెలియజేస్తు న్నాయి శ్రావణ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి హైగ్రీవ జయంతి ఈ రోజున జరుపు కుంటారు శ్రీ మహావిష్ణువు యొక్క అవతారమైనటువంటి ఐగ్రీవుడిని ఈరోజు పూజించ డం ద్వారా ఏకాగ్రత బుద్ధి కుశలత జ్ఞానం ఉన్నత చదువు కలుగుతుందని వేదోక్తి. ఈరోజు పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య రాలు రావు పద్మ పాల్గొని పూజ లు నిర్వహించుకున్నారు..

సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో నూతన కాకతీయ క్యాంటీన్ ప్రారంభం..

విద్యార్థులు, సిబ్బందికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలి... ఎమ్మెల్యే నాయిని





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ క్యాంటీన్‌ను వరంగ ల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాహకులు దూలం క్రాంతి కుమార్ గౌడ్, సుదర్శన్లను, ఎమ్మెల్యే అభినందించారు.

విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి నాణ్యమైన, పరిశు భ్రమైన ఆహారాన్ని అందిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిం చారు. క్యాంటీన్ అందుబాటు లోకి రావడంతో కళాశాల విద్యార్థులు, సిబ్బందికి మెరుగైన ఆహార సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, లా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుదర్శన్, పీజీ కాలేజ్ ప్రిన్సి పల్ నిర్మల, నాన్-టీచింగ్ ఎన్జీవో అధ్యక్షుడు, సుబేదారి యూనిట్ రాజు నాయక్, ఆర్ట్స్ కాలేజ్ టీచింగ్ ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ భిక్షపతి, ఫ్యాకల్టీ సభ్యులు, నాన్- టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్ జన్మదిన వేడుకలు..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి , సర్వాయి పాపన్న గీతా కార్మిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరు శురాం గౌడ్ జన్మదిన వేడు కలు బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ , వాయిల రాజ్ కుమార్ , ప్రవీణ్ కుమార్ తో కలసి గురువారం ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ డాక్టర్ వీరారెడ్డి , ఆర్ ఎం మేదం లకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ , ఆర్ ఎం లు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుని జన్మదినం పురస్కరించుకొని వారు దుప్పట్లు అందజేయ డం చాలా సంతోషం ఉందని అన్నారు. వారు భవిష్యత్తు లో ఇలాంటి సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని వారిని కోరుకుందాం అని తెలిపారు..



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం


డి సుధాకర్ ప్రత్యక్షహా సాక్షిహా మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆఫ్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ముల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన అరపేట్ రోడ్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలహొహొకళాశాలహొహొబాలికలు పాఠశాలలో విద్యార్థులకు ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమం జరిగింది అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థినిలకు ఉచిత హెల్ప్ చెకప్ శిబిరం అలాగే ఇంటర్నేషనల్ ఫ్రెండ్స్ డే కార్యక్రమం గురించి వివరించబడిందిహొహొమరియు

హిరోషిమా మరియు నాగసాకి సి క్యూ ఐ డే ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు జనరల్ సెక్రటరీ బొమ్మెల శివ క్యాషియర్ జోగ జగదీశ్వర్ ఇల్లెందుల శ్రీనివాస్ మర్రి భాస్కర్ పి కృష్ణవేణి లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీ హకీమ్



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో పాత పోతంగల్ గ్రామంలో గురువారం రోజున అతి నిరుపేద కుటుంబమైన మౌలానా వారి కుమార్తె నగ్మా వారు నిరుపేద కుటుంబమై ఉండి వివాహానికి ఇబ్బందికరంగా ఉందని గంధపు దత్తు ద్వారా సామాజిక సేవకర్త ఎం ఏ హకీమ్ కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి వివాహం కొరకు వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని సేవ చేయడం నాకెంతో అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పారు మరి నిరుపేద కుటుంబస్తుల్లో ఎవరైనా మొదటి కాన్పు కు ఆడపిల్ల పుడితే తాత కానుకగా 5000 రూపాయలు తక్షణమే అందజేస్తామని చెప్పారు అదేవిధంగా మొన్నటి అకాల వర్షానికి ఇల్లు కూలి అతడు రోడ్డు న నివసిస్తున్నడు అతని కి కుటుంబ సభ్యులు ఎవరు లేరు ఎవరైనా ముద్ద అన్నం పెడితే తిని రోడ్డు పై ఉండే వ్యక్తి అతను ఆయన విషయం అప్రోజ్ వారి స్నేహితుల ద్వారా ఎం ఏ హకీమ్ కు తెలుపగా ఆ విషయాన్ని కూడా వెంటనే స్పందించి ఆయనకు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఇటువంటి వారికి ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి వారి పరిస్థితులు తెలుసుకొని తగిన సహాయం చేయాలని ఇటీ విషయం స్థానిక ఎమ్మార్వో దృష్టికి స్థానిక రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లి అట్టి వ్యక్తిని ఆదుకోవాలని ఆయన చెప్పారు.

కాజీపేట సోమిడిలో ఎమ్మెల్యే నాయిని పరామర్శ..



ప్రత్యక్ష సాక్షి..వరంగల్ ప్రతినిధి

గాయాలపాలైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగా రెడ్డిని,మాతృవియోగం పొందిన యాదగిరిని ఎమ్మెల్యే నాయిని గురువారం పరామర్శించారు.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట 62వ డివిజన్‌లోని సోమిడిలో పర్య టించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డిని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు. అనంతరం సోమిడి గౌడ సంఘం అధ్యక్షులు గొల్లకొండ యాదగిరి తల్లి కౌసల్య ఇటీవల పరమపదిం చగా, గురువారం నిర్వహించిన దశదిన కర్మకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు సమర్పిం చి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట, మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేత అంకుష్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెప రెపలాడాలి..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ కేంద్రంలో గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పి ఎం, ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలలో విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ ఒకప్పుడు జాతీయ జెండాను ఎగురవేయడానికి ఎన్నో నిబంధనలు ఉండేవి. కానీ నేడు ప్రతి భారతీయుడు తన ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకునే అవకాశం మనకు లభించింది ప్రతి ఇంటిపై తిరంగా రెపరెపలాడాలి దేశభక్తి ప్రతి గుండెలో నిండాలి ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల అధ్యక్షులు కల్లూరి హన్మండ్లు (బజరంగ్), రాష్ట్ర ఓ బి సి కార్యవర్గ సభ్యులు మక్కయ్య గారు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు పబ్బ శేఖర్, ఓమన్న పటేల్, మక్కయ్య, కిరణ్ సెట్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com